



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం ,
అక్టోబర్ 20, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


రాష్ట్రంలోని 2,620 వైన్‌షాపులకు

## 89,344 దరఖాస్తులు

**అత్యధికంగా శంషాబాద్ ఎక్సైజ్ జిల్లాలో 8,110..**

**అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో వచ్చింది 622**

**ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డిలు మినహాయిస్తే నల్లగొండలో అత్యధిక దరఖాస్తులు**

**దరఖాస్తు ఫీజు రూపంలో ఖజానాకు రూ.2,680 కోట్ల ఆదాయం**

**మరో మూడు రోజులు గడువు పొడిగించిన ఎక్సైజ్ శాఖ**




హైదరాబాద్: ఈసారి ఒక్కో వైన్‌షాపు కోసం సగటున 34 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2025-27 సంవత్సరాలకు గాను రాష్ట్రంలోని

(మిగతా 2వ పేజీలో)

# రైతును రాజును చేద్దాం

**అన్నదాతకు అన్యాయం చేస్తే మీ కుటుంబానికి చేసినట్టే..**

**లైసెన్స్‌డ్ సర్వేయర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**సర్వేయర్ల భుజస్కంధాలపై ప్రభుత్వ బాధ్యతలు**

**ప్రజలకు భూమి కన్నతల్లిలాంటిది..**

**మీరు తప్పులు చేస్తే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారు**

**భూమిపై ఆధిపత్యానికి ప్రయత్నించిన వారిని ఇంటికి పంపారు**

**కొత్తగా ఎంపికైన సర్వేయర్లకు లైసెన్స్ పత్రాల అందజేత**



హైదరాబాద్: రైతుకు అన్యాయం చేస్తే సొంత కుటుంబానికి అన్యాయం చేసినట్టేనని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిజాయితీ, చిత్తశుద్ధితో పనిచేసి భూమి సమస్యలను పరిష్కరించాలని, రైతాంగానికి అండగా నిలబడాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా నియమితులైన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆదివారం శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'రాజ్యాల మధ్య యుద్ధాలు జరిగినా, జల్ జంగిల్ జమీన్ నినాదంతో కొమురం భీమ్ పోరాడినా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో ఎర్ర జెండా ఎగిరినా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసమే జరిగాయి. కన్నతల్లిపై ఎంత మమకారం ఉంటుందో, తెలంగాణలో భూమిపై కూడా అదే అనుబంధాన్ని చూపిస్తారు. భూమిపై ఆధిపత్యం చెలాయించాలని చూసినప్పుడు దళితులు, గిరిజనులు, ఆదివాసీలైనా, నిరుపేద నిరక్షరాస్యులైనా నిటారుగా నిలబడి కొట్లాడిన చరిత్ర తెలంగాణ గడ్డకు ఉంది. విసునూరు దొరలు చెరబట్టాలనుకున్న ఎకరం భూమి కోసం వీరనారిగా మారిన చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారు. భూ యజమానుల హక్కులు, ఆ భూముల సరిహద్దులను నిర్ణయించే అధికారం సర్వేయర్ల చేతుల్లో ప్రభుత్వం పెట్టబోతోంది. ఈ క్రమంలో తప్పులకు తావిస్తే ప్రజలు సర్వేయర్లతోపాటు ప్రభుత్వంపై కూడా తిరగబడే అవకాశం ఉంది'అని తెలిపారు.

**బంగాళాఖాతంలో విసిరేశారు**

గత ప్రభుత్వ హయాంలో ధరణి అనే చట్టం కొద్ది మంది దొరలకు చుట్టంగా మారిందని సీఎం రేవంత్ ఆరోపించారు. 'ఈ ధరణి దరిద్రంతోనే ఒక ఎమ్మార్వోను పెట్రోల్ పోసి తగలబెట్టే పరిస్థితులు వచ్చాయి. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో జంట హత్యలకు కారణమైంది కూడా ఈ చట్టమే. ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకుని భూమి మీద ఆధిపత్యం చెలాయించాలనుకున్న దొరలకు ప్రజలు గత ఎన్నికల్లో గుణపాఠం చెప్పి బంగాళాఖాతంలో విసిరేశారు. ఆ భూ దోపిడీ నుంచి విముక్తి కోసమే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు. మేం అధికారంలోకి వచ్చాక భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకొచ్చాం. ఇప్పుడు 1.60 కోట్ల ఎకరాల వ్యవసాయ యోగ్య భూమి తెలంగాణ రైతాంగం దగ్గర ఉంది. భూ సమస్యలను పరిష్కరించేందుకు, రైతుకు అండగా ఉండేందుకే లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను తీసుకొచ్చాం'అని సీఎం తెలిపారు. త్వరలోనే గ్రూప్%-%3, 4 ఉద్యోగాలు భర్తీ చేస్తామని, 11 వేల మందికి నియామక పత్రాలు అందించబోతున్నామని వెల్లడించారు.

**మా సైన్యం మీరే..**

తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన, ఆదర్శ రాష్ట్రంగా దేశంలో మొదటి స్థానంలో నిలబట్టేందుకు తమ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి ఎలా ఉండాలో అందరూ సలహాలు, సూచనలు ఇవ్వాలని

(మిగతా 2వ పేజీలో)



## నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్దశ

**::: కిషన్‌రెడ్డి**

హైదరాబాద్ : తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్ధశ పడుతుందని ఆయన

(మిగతా 2వ పేజీలో)



## సర్వేయర్లపై గురుతర బాధ్యత

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కార బాధ్యత మీదే**

**త్వరలో గ్రూప్3, గ్రూప్4 నియామకాలు పూర్తి**

**సిఎం లైసెన్స్‌డ్ సర్వేయర్లకు దీపావళి కానుక: మంత్రి పొంగులేటి**



## పాక్, అఫ్గాన్ కాల్పుల విరమణ

**::: దోహాలో ఇరుపక్షాల మధ్య చర్చలు సఫలం**



## దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు: బండి సంజయ్

హైదరాబాద్: మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోవాలని బిజెపి కేంద్ర మంత్రి బండిసంజయ్ సూచించారు. మావోయిస్టులకు మద్దతిస్తున్నతెలంగాణ నేతలకు బండి సంజయ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన 'ఎక్స్' లో పోస్టు చేశారు. మావోస్టులతో సంబంధాలు తెంచుకోకపోతే గుట్టు బయటపెడతామని, మావోయిస్టుల కట్టడితోనే

(మిగతా 2వ పేజీలో)



## పండగ సీజన్‌లో స్వదేశీ ఉత్పత్తులనే కొనండి

**::: ప్రజలకు ప్రధాని మోదీ సూచన**



## జనవరి 21 నుంచి జేఈఈ మెయిన్

ఏప్రిల్ 1 నుంచి రెండోదశ..

తాత్కాలిక షెడ్యూల్ ప్రకటన

త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న ఎన్‌టీఏ






# క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం

**హైదరాబాద్, వార్త మిర్రర్ : క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమని ప్రొబెల్స్ గార్డెన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ అన్నారు. మూడవ తరగతి చదువుతున్న బద్దుల దివ్యాంక యాదవ్ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి బెస్ట్ డిసిప్లేన్ అవార్డు గెలుచుకుందని తెలిపారు. స్కూల్లో చక్కగా విద్యాభ్యాసం చేయడంతో పాటు, క్రమశిక్షణతో తరగతులకు హాజరై బద్దుల దివ్యాంక అందరికీ రోల్ మోడల్ గా నిలుస్తోందని అన్నారు. దివ్యాంక మాదిరిగానే మిగతా విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలగాలని శ్రీధర్ సూచించారు. జీవితంలో క్రమశిక్షణ కలిగిన వారే సక్సెస్ అవుతారని ఆయన తెలిపారు. సక్సెస్ఫుల్ షార్ట్ కట్ లు ఉండవని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని హిత బోధ చేశారు.**




# బీఆర్ఎస్ తరపున నామినేషన్ వేసిన విష్ణు

**నామినేషన్ దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ నేత పి.విష్ణువర్ధన్‌రెడ్డి**

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు బీఆర్ఎస్ తరపున ఆ పార్టీ నేత, పీజేఆర్ తనయుడు పి.విష్ణువర్ధన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనే స్వయంగా రిటర్నింగ్ అధికారికి రెండుసెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బీఆర్ఎస్ విష్ణుతో నామినేషన్ వేయించింది. ఇప్పటికే బీఆర్ఎస్ తరపున మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత మూడు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, సునీత నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఆమోదం తెలిపిన తర్వాత విష్ణువర్ధన్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరించుకుంటారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 21న కూడా మాగంటి సునీత మరోసారి భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ దాఖలు చేస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నామినేషన్ల స్క్రూటినీలో ఏదైనా తేడా వస్తే విష్ణు బరిలో ఉంటారని తెలుస్తోంది.

## జనవరి 21 నుంచి జేఈఈ మెయిన్

హైదరాబాద్: జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశపరీక్ష (జేఈఈ మెయిన్-2026)ను వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. ప్రవేశపరీక్ష తొలిదశకు ఈ నెలలోనే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపింది. అలాగే ఏప్రిల్ ఒకటి నుంచి 10 వరకు రెండో దశను నిర్వహిస్తామని పేర్కొంది. రెండో దశ కోసం జనవరి చివరి వారంలో దరఖాస్తులు స్వీకరిస్తామని వివరించింది. ఈ మేరకు తాత్కాలిక షెడ్యూల్ ప్రకటించింది. ఈలోగా విద్యార్థులంతా వారి ఆధార్ కార్డుల్లో తప్పులు సరిచేసుకోవాలని సూచించింది. అయితే నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వీకరణ తేదీలను ఎన్‌టీఏ ఇంకా ఖరారు చేయలేదు. త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు అధికార వర్గాల సమాచారం. కాగా, దేశవ్యాప్తంగా విద్యార్థుల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌టీఏ.. ఈసారి జేఈఈ మెయిన్ పరీక్ష కేంద్రాలను పెంచాలని నిర్ణయించింది.

# రైతును రాజును చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. తమ ప్రభుత్వం ఏ చట్టం చేసినా ప్రజలను భాగస్వాములను చేస్తుందని, సమస్యలను తెలిసిన వారిని పరిష్కారం అడగడం ద్వారా నిజమైన అభివృద్ధికి బాటలు వేస్తుందని చెప్పారు. 'తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ఆ లక్ష్యం నెరవేరడంలో మీ సహకారం కావాలి. రైతుల సమస్యలు పరిష్కారం కావాలి. వ్యవసాయం దండుగ కాదు పండుగ చేయాలి. రైతు రాజు కావాలంటే మీరు కష్టపడి పనిచేయాలి. మీ శ్రమకు ఫీజు తీసుకోండి. కానీ రైతులకు అన్యాయం చేయొద్దు. క్షలాది మంది రైతుల సమస్యలను పరిష్కరించే బాధ్యతలను తీసుకుని మీరు వెళుతున్నారు. మాకెవరూ ప్రతినిధులు లేరు. మాకు సైన్యం లేదు. మీరే మా ప్రతినిధులు, మా సైనికులు మీరే. ప్రభుత్వ ఆలోచనలు, బాధ్యతలను మీ భుజస్కంధాలపై పెట్టి పంపుతున్నాం. తెలంగాణ పునర్‌నిర్మాణం చేసేది మీరే'అని సర్వేయర్లకు సీఎం రేవంత్ తెలిపారు. కార్యక్రమంలో కొత్త లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ధరణిని బంగాళాఖాతంలో వేసి, ప్రజలు మెచ్చే భూభారతి చట్టం తీసుకొచ్చామని తెలిపారు. తెలంగాణ రైతాంగానికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల రూపంలో ప్రభుత్వం దీపావళి కానుక అందించిందని చెప్పారు. 3,456 మందికి సర్వే లైసెన్స్‌లు మంజూరు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మందుల సామేల్, టి. రామ్మోహన్‌రెడ్డి, కె.ఆర్. నాగరాజు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, టీజీఐఐసీ చైర్మన్ టి.నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 21 ఏళ్లకే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలి

చార్మినార్: రాజకీయాల్లో పోటీ చేసి ప్రజాసేవ చేసేందుకు యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని, 21 ఏళ్లకే పోటీ చేసే అవకాశం కల్పించే విధంగా రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకురావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం రాబోయేరోజుల్లో తాము శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి కేంద్రానికి పంపుతామని చెప్పారు. ఆది వారం చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ దినోత్సవ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి..కేంద్ర మాజీమంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్‌గాంధీ సద్భావన అవార్డును టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, ఓటుహక్కు వయసు పరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం 21 ఏళ్లకే యువత ఐఏఎస్, ఐపీఎస్ హోదాల్లో ప్రజాసేవ చేస్తుండగా, రాజకీయాల్లో మాత్రం ప్రజాప్రతినిధులుగా కొనసాగడానికి అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జూడోయాత్ర చేపట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని నిరంతరం కొనసాగిస్తామని అప్పుడు ఇచ్చిన హామీ మేరకు.. ప్రస్తుతం కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ కేవలం మన రాష్ట్రంలోనే అమలు జరుగుతోందని మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, జి.చిన్నారెడ్డి, మదన్‌మోహన్, బల్మూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



**యాదవులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తాం**

కవాడిగూడ: యాదవులకు రాజకీయ రంగంలో సముచిత స్థానం కల్పిస్తామని...హైదరాబాద్ కా సదర్ ..యాదవుల ఖదర్ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులీకుతుబ్‌షాల కాలం నుంచి యాదవులపై నమ్మకం, విశ్వాసం ఉందని, యాదవులకు నమ్మిన వారికోసం ఏదైనా చేసే తెగువ ఉందని చెప్పారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనం ఆధ్వర్యంలో సదర్ వేడుకలను ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ముందుగా, శ్రీకృష్ణ భగవానుడికి, దున్నపో తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను యాదవ ప్రతినిధులు ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తాన న్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యాదవుల పాత్ర అత్యంత కీలకమైందని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత యాదవులకు సముచిత స్థా నం లభించిందన్నారు. సదర్ సందర్భంగా ఏర్పాటు చేసిన డప్పుడోలు.. కోలాటం.. బోనాలు, కళారూపాలు ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భంగా జంటనగరాల నుంచి యాదవులు వారి దున్నపోతులను అందంగా అలంకరించి వాటితో చేయి ంచిన విన్యాసాలు అలరించాయి. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతుండగా పాత పెద్దమ్మతల్లి దేవాలయ కమిటీ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వారిని పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

# సర్వేయర్లపై గురుతర బాధ్యత

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కార బాధ్యత మీదే**

**త్వరలో గ్రూప్3, గ్రూప్4 నియామకాలు పూర్తి**

**సిఎం లైసెన్స్‌డ్ సర్వేయర్లకు దీపావళి కానుక: మంత్రి పొంగులేటి**

హైదరాబాద్ : దశాబ్దాల తరబడి తీవ్ర అసంతృప్తితో ఉన్న తెలంగాణ రైతాంగానికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకను అందించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం శిల్ప కళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన సర్వేయర్ లైసెన్స్‌లు పంపిణీ చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత ప్రభుత్వం ధరణి పేరిట చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దేద కార్యక్రమం చేపట్టిందని, దీనిలో భాగంగా 3,456 మందికి లైసెన్స్‌లు మంజూరు చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకుని రెవెన్యూలో భాగమైన సర్వే వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఆలోచించి దరఖాస్తులను ఆహ్వానించామని చెప్పారు. దీనికి బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన పదివేల మంది దరఖాస్తు చేసుకోగా ఏడువేల మందికి శిక్షణ ఇచ్చామని, వీరిలో 3,456 మంది క్షేత్ర స్థాయిలో తర్ఫీదు పొంది ఎంపికయ్యారని, వీరికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్స్‌లు అందించామన్నారు. నాడు జిపిఓ వ్యవస్థ, భూ భారతి, సాదా బైనామా తదితరాల విషయంలో అలక్షం జరిగినందున సుమారు 9.80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని తమ ప్రజా ప్రభుత్వం దశల వారీగా పరిష్కరిస్తోందన్నారు. చిన్న అవకతవకలు జరుగకుండా, ప్రజలకు వ్యతిరేకంగా పని చేయకుండా ప్రజా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి పొంగులేటి సర్వేయర్లను కోరారు. లైసెన్స్‌లు పొంది సంతోషించినట్లే ప్రజలను కూడా మీ పనులతో సంతోషపడేలా చేయాలని, ప్రభుత్వానికి పేరు తేవాలని కోరుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు.


## యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక అని, శాంతి, సౌభ్రాతృత్వం, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు ఇలాంటి పండుగలు మనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. దీపావళి దీపాల కాంతి మనందరిలోనూ వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.



బిఆర్ఎస్ జిల్లా నాయకులు,
ఆర్.ఎస్.కె ఫౌండేషన్ అధినేత,
సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక అని, శాంతి, సౌభ్రాతృత్వం, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు ఇలాంటి పండుగలు మనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. దీపావళి దీపాల కాంతి మనందరిలోనూ వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.



- స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, రంగారెడ్డి జిల్లా డిగ్రీ ప్రైవేటు కళాశాల కమిటీ చైర్మన్, పూర్ణ నంది తెలుగు తేజం అవార్డు గ్రహీత రాపర్తి సురేష్ గౌడ్

## రాష్ట్ర ప్రజలకు, నాగోల్ గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక అని, శాంతి, సౌభ్రాతృత్వం, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు ఇలాంటి పండుగలు మనకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. దీపావళి దీపాల కాంతి మనందరిలోనూ వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.



తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగోల్ గ్రామ అధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్


# పాక్, అఫ్గాన్ కాల్పుల విరమణ


**::: దోహాలో ఇరుపక్షాల మధ్య చర్చలు సఫలం**

ఇస్లామాబాద్: పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ మధ్య శాంతి దిశగా ముందడుగు పడింది. తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఇరుపక్షాలు ఆదివారం అంగీకారానికి వచ్చాయి. రెండు దేశాల మధ్య సుదీర్ఘకాలం శాంతియుత పరిస్థితులు, స్థిరత్వం నెలకొనేలా చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో కొన్ని రోజులుగా దాడులు, కాల్పులు, ఘర్షణలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇరుదేశాల్లో పలువురు సైనికులు, సామాన్య ప్రజలు, ఉగ్రవాదులు మరణించారు. కాల్పుల విరమణ కోసం పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్, అఫ్గాన్ రక్షణ మంత్రి ముల్లా యాకూబ్ మధ్య ఖతార్ రాజధాని దోహాలో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ చర్చల కోసం ఖతార్, తుర్కియే దేశాలు చొరవ తీసుకున్నాయి. కాల్పులు వెంటనే ఆపేయాలని పాక్, అఫ్గాన్ అంగీకారానికి వచ్చినట్లు ఖతార్ విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. అలాగే రాబోయే రోజుల్లో తరచుగా సమావేశం కావాలని, శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని, భద్రత, స్థిరత్వానికి కట్టుబడి ఉండాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నట్లు తెలియజేసింది.

## ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

**జాతీయ బిసి సంక్షేమ సంఘం**

**శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు వల్లెపు మాధవరావు.**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్పొరేటర్ల కు పాత్రికేయమిత్రులకు, అధికారుల కు అనధి కారులకు ,ఆత్మీయులకు, మిత్రులకు , శ్రేయభిలాషులకు , దీపావళి పర్వదినం సందర్భంగా దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన వల్లెపు మాధవరావు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ చీకటిని పారద్రోలి వెలుగు నిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాక్షించారు. దీపావళి దివ్యకాంతుల వేళా అష్టలక్ష్ములు మీ గృహములలో నెలవై మీకు సకలశుభాలను విజయాలను , సిరిసంపదలను ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.



## శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీ కూచిపూడి నృత్య నిలయం మరియు శిల్పారామం సంయుక్త నిర్వహణ లో కులపతి భాగవతుల రామకోటయ్య స్మృత్యర్థం డాక్టర్ భాగవతుల సేతు రామ్ శిష్య ప్రశిష్య లతో నృత్య నీరాజనం సమర్పించారు. ప్రముఖ నాట్య గురువులు శ్రీమతి ప్రసన్న రాణి కి భాగవతుల రామకోటయ్య మెమోరియల్ అవార్డు ప్రదానం చేసారు . జయ జయ రామనాథ, నీల మేఘశరీర, త్యాగరాజ కృతి, పదం, శివసన్నుతి, నర్తన గణపతి, వలజి తిల్లాన, భాగవతుల ప్రశస్తి, యేహి శ్రీనివాస, అంశాలనురోహిణి ప్రసాద్, మోహిత్ రామ్, క్రాంతి కిరణ్, సాయి పద్మ ప్రియా, శ్రీ నిత్య మొదలైన వారు ప్రదర్శించారు. డాక్టర్ రమాదేవి ప్రదర్శించి న గొల్లకలాపం ప్రవేశదరువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రొఫెసర్ హనుమంత రావు రిజిస్ట్రార్ తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ మహమ్మద్ రఫీ సీఈఓ ఇండియా నౌ టీవీ, బొప్పన నర్సింహారావు , కళావిపంచి ప్రెసిడెంట్ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులందరిని సత్కరించారు.



## క్రియేషన్స్ డిజిటల్ స్టూడియో ను ప్రారంభించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల మెయిన్ రోడ్ లో విజయ్ అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తి క్రియేషన్స్ డిజిటల్ స్టూడియో ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ... మనలోని భావాలకు భాష్యం చూపే కళ ఫోటోగ్రఫీ అని, ప్రతి క్షణాన్ని అందంగా స్మృతులుగా నిలిపే ఈ కళ సమాజానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.యువకులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు రావడం సంతోషకరమని, విజయ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కీర్తి క్రియేషన్స్ డిజిటల్ స్టూడియో మరిన్ని శాఖలకు విస్తరిస్తూ, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రంగంలో మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా యువత తమ ప్రతిభను సృజనాత్మకతతో మిళితం చేస్తూ స్వయం ఉపాధి మార్గాలను సృష్టించుకోవాలని, ఈ తరహా స్టార్టప్స్ ప్రోత్సాహకరమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, సీనియర్ నాయకులు అరుణ్ గౌడ్, స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మార్చాలలో ఘనంగా గ్యార్మి షరీఫ్ పండుగ

కల్వకుర్తి అక్టోబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ పండుగను నిర్వహించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ కుల మత లకు అతీతంగా గ్యార్మీ పండుగ జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు సునీత వెంకట్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్,జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాముద్దీన్, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖజమైనోద్దీన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, నిజాముద్దీన్, తాంద్రతిరుపతయ్య,తాజుద్దీన్,మాజీ వార్డు సభ్యులు గౌసుద్దీన్, ఫక్రుద్దీన్, పాల్గొన్నారు.



## వెల్దండ మండలంలో విస్తృత పర్యటన

### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్.. గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి అక్టోబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- వెల్దండ మండలం చేర్కూర్ గ్రామానికి చెందిన బిక్షపతి మాతృమూర్తి శంకరమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించించారు.అలాగే అదే గ్రామానికి చెందిన గాజుల విరభద్రయ్య కొడుకు మహేశ్వరం ప్రమాదవషాత్తు బిల్డింగ్ పై నుంచీ జారీ పడి చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబానికి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా, మాజీ ఎంపీటీసీ నిరంజన్, బచ్చలకూర శ్రీను, మైసయ్య, సత్యం, గొడుగు యాదయ్య, కొండల్ యాదవ్, వెంకటయ్య, ఆలీ,ఆనంద్,గాండ్ల జంగయ్య, చర్కా కొండల్, రామచంద్రయ్య బర్కం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

### - బిజెపి నాయకులు బండెల రామచంద్రారెడ్డి,పూల్లగూర్ల కృష్ణారెడ్డి





కల్వకుర్తి, అక్టోబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండల పరిధిలోని నీ మార్చాల, కుర్మిద్ద, జీడిపల్లి గ్రామాల రహదారుల పరిస్థితి గత కొన్ని నెలలుగా దయనీయంగా మారాయి. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్ల పై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు ఇలా ప్రతి ఒక్కరి దైనందిన జీవితాన్ని ఇది ప్రభావితం చేస్తోంది.ఈ తరుణంలో గ్రామస్తుల నిత్యజీవితాన్ని సులభతరం చేయాలన్న సంకల్పంతో బీజేపీ నాయకులు పూలగుర్ల కృష్ణారెడ్డి మరియు బండెల రామచంద్రారెడ్డి ముందుకు వచ్చి తమ స్వంత నిధులతో పాటు స్థానిక దాతల సహకారాన్ని సమకూర్చి, దెబ్బతిన్న రహదారుల పై మట్టిని కొట్టించి తాత్కాలికంగా రాకపోకలకు వీలుగా మార్గాన్ని సరిచేశారు. సామాజిక బాధ్యతను నిర్వర్తించడమే కాకుండా ప్రజాసేవకు తమ కట్టుబాటును చాటిచెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వాలు మారినా, గ్రామీణ ప్రాంతాల పరిస్థితులు మారడం లేదని ముఖ్యంగా రోడ్ల స్థితిగతులు చాలాచోట్ల దెబ్బతిని శిథిలావస్థలోకి చేరుతున్నాయన్నారు. మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తాత్కాలిక మరమ్మతులతో సమస్యలు పూర్తిగా పరిష్కారం కావు. ప్రభుత్వమే ముందడుగు వేసి పక్కా రహదారులు వేయాలి," అని కోరారు. సంతోషం వ్యక్తం చేసిన వాహనదారులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు, వాహనదారులు ఈ చర్యను హర్షిస్తూ నాయకులకు ధన్యవాదాలు తెలియ జేశారు.నిత్యం ఇబ్బందులతో ప్రయాణిస్తున్న మాకు ఎంతో ఊరట కలిగించింది," అని పలువురు అభిప్రాయపడ్డారు.ఇలాంటి ప్రజాసేవా చర్యలు మరింత నాయకత్వానికి మార్గం చూపుతాయని, ప్రభుత్వాన్ని స్పందింపజేసేలా పౌరుల సంఘటిత కృషి అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొత్త రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కోరారు.

# పాలకులు సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలి

### విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ, అక్టోబర్ 19:- (వార్త మిర్రర్) రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సారిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పాలకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం సరైనది కాదన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాసేవలో మరిచిపోయి తిట్ల పురాణం ఆరోపణలు చేసుకోవడం ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. బాధ్యతగా ఉండి సేవలందించి, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన పాలకులు వాటిని విస్మరించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో పేద వర్గాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా సొంత ఇల్లు లేక అల్లాడిపోతున్నారని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సంఘాల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేసి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఎక్కువ మంది సిపిఎం అభ్యర్థులు గెలిచేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. దీనికోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, ఆయా మండలాల కార్యదర్శులు శశిధర్రెడ్డి, వినోద నాయక్, రొండి శ్రీనివాస్, జటంగి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రేమీడాల పరశురాములు, పోలబోయిన వరలక్ష్మి, ఎండి.అయూబ్, నాయకులు రామ్మూర్తి, ఎండి అంజద్, దయానంద్, గోవర్ధన, కరిమున్నిసా పాల్గొన్నారు.



## నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ అక్టోబర్ 19( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బద్దం శంకర్ - భాగ్యమ్మ కూతురు కీర్తన, కుమారుడు కార్తీక్ గౌడ్ నూతన పట్టువస్త్రలంకరణ కార్యక్రమం జైహింద్ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన లికాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, దూసరి వెంకటేష్ గౌడ్, చిలువేరు అంజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,బద్దుల మురళి యాదవ్,మారగోని శంకర్ గౌడ్, బద్దం గిరి గౌడ్, మద్ది అశోక్ యాదవ్, బూరుగుపల్లి యాదయ్య, బద్దం చిన్న యాదయ్య గౌడ్,బద్దం శీను గౌడ్,బద్దం సాయి గౌడ్, బద్దం కిరణ్ గౌడ్,బద్దం రాజు గౌడ్, బద్దం అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## కల్వకుర్తి లో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు

కల్వకుర్తి అక్టోబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో ఆర్.ఎస్.ఎస్. శతజయంతి వేడుకలను ఆర్ఎస్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సుమారు 5 కిలోమీటర్ల వరకు పత సంచలన్ కార్యక్రమాన్ని చేపట్టారు. దారి వెంట ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ప్రజలు పూలతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు..... ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 100 సంవత్సరాల క్రితం డాక్టర్ హెగ్డేవార్ ఈ సంస్థను ప్రారంభించారని, ఆర్ఎస్ఎస్ ఉద్దేశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా హిందూ బంధువులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

సంస్థాన్ అక్టోబర్ 19( వార్త మిర్రర్) నారాయణపురం,చిల్లాపురం

మండల పరిధిలోని చిల్లపురం గ్రామానికి చెందిన రామావత్ చందర్ నాయక్,మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్.ఫౌండేషన్ సభ్యుల ద్వారా మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి 50 కేజీల బియ్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామ యువత, ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.



## గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### -రాష్ట్ర అధ్యక్షుడు తొడెటి బాబు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, అక్టోబర్ 19.

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన ఈమధ్యనే గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ సిరికొండ బాలరాజు కుటుంబానికి కోరుట్ల మెకానిక్ సంఘం, తెలంగాణ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ పక్షాన డెబ్బై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తొడేటి బాబు మాట్లాడుతూ మెకానిక్ ల కష్టాలు నిరంతరం ఆయిల్ గ్రీస్ పెట్రోల్ పొగ వలన అనారోగ్యం పాలై అనేక మంది మెకానిక్ లు అర్థాంతరంగా చనిపోతున్నారని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.తమ వెల్ఫేర్ సొసైటీ నుండి ఎంత చేసిన తక్కువే అని అందరం కలిసి డెబ్బై వేల రూపాయలు బాలరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన మెకానిక్ కుటుంబానికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, పిల్లల చదువులు లకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని బాబు కోరారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాసం రాంప్రసాద్, కోరుట్ల గౌరవ అధ్యక్షుడు అడేపు శంకర్,పొలాస నరేష్, రాష్ట్ర కార్యదర్శి ఎం డి ముజమ్మిల్, సాబిర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కటుకం గోవర్ధన్, అల్లె రమేష్,వడ్లకొండ రమేష్,మండలోజి అంజయ్య, ఆర్మూర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు నూతన దుస్తులు అందించిన బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్

మిర్యాలగూడ, అక్టోబర్ 19:-( వార్త మిర్రర్)

దీపావళి పండుగ సందర్భంగా పట్టణం బాపూజీ నగర్ 7, 21 వార్డుల పరిధిలో పని చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆదివారం బీఆర్ఎస్ పట్టణ అధికార ప్రతినిధి పినబోయిన శ్రీనివాస్ యాదవ్ దంపతులు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెల కట్టలేనివన్నారు. ప్రజారోగ్యం కాపాడుతున్న వారి కుటుంబాలలో దీపావళి కాంతులు వేద జల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వైద్య శిబిరం

మిర్యాలగూడ,అక్టోబర్ 19:- (వార్త మిర్రర్) జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక నవజ్యోతి పాఠశాలలో ఫిట్స్, పక్షవాతం, బిపి, షుగర్ పేషెంట్లకు వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న 270 మంది పేద రోగులకు ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ పరీక్షించారు. పరీక్షింపబడిన పేద రోగులకు నాలుగు నెలలకు సరిపడా మందులను దాతలైన కోల ప్రకృత్, దివ్యశ్రీలు అందజేశారు. మిర్యాలగూడ పరిసర ప్రాంత రోగులు ఇటు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని జెవివి ప్రతినిధులు పాదురు రమణారెడ్డి, సత్యనారాయణరావు, కృష్ణమూర్తిలు తెలిపారు. తదుపరి వైద్యశిబిరం వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 15న నిర్వహించబడునని తెలిపారు. శిబిరంలో వాలంటీర్లుగా ప్రశాంతి, వేదశ్రీ, శోభ, నసీమా, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు, అమరయ్య, కోటి రెడ్డిలు పాల్గొన్నారు




## జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో బిగ్ బాస్ షో నిలిపివేయాలని కంప్లైంట్ చేసిన తెలంగాణ యూత్ ఫోర్స్

### నీచమైన డ్రెస్ కోడ్ తో అసభ్య పదజాలాలతో షో నడపడం సిగ్గుచేటు

### కండ్లకు గంతలు కట్టుకొని కంప్లైంట్ చేసిన కందాడి మణిపాల్ రెడ్డి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ సమాజం తలదించుకునేలా మన సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుస్తున్న బిగ్ బాస్ షోను వెంటనే నిలిపివేయాలని కండ్లకు గంతలు కట్టుకొని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ అందించిన తెలంగాణ యూత్ ఫోర్స్ నాయకులు, బతుకమ్మ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కందాడి మణిపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా సమాజం తలదించుకునేలా యువత పెడదారి పట్టేలా. వారు వాడే నీచమైన డ్రెస్సులు, వారి బూతు పదజాలాలు, అసభ్యమైన చేష్టలతో సభ్య సమాజం తలదించుకునేలా బిగ్ బాస్ షో చూసే పిల్లలకు లైంగిక కోరికలు పుట్టేలా ప్రదర్శిస్తున్న బిగ్ బాస్ షోను నిలిపివేయాలని తెలిపారు, నేడు తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థిని, విద్యార్థులు, యువత చెడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు, బిగ్ బాస్ షోను వెంటనే నిలిపివేయకపోతే బిగ్ బాస్ షోను వేలాదిమంది యువతతో బిగ్ బాస్ హౌస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు తెలంగాణ యూత్ ఫోర్స్ నాయకులు

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు


### మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహా రెడ్డి



మోత్కూరు వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిరు దివ్వెలతో చీకట్లను పారదోలేది ఈ దీపావళి పండుగ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులను నింపాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన వివరించారు. సుఖ సంతోషాలు, సిరి సంపదలు, సౌభాగ్యం, సమృద్ధి ఎల్లప్పుడూ అందరి ఇండ్లలో వెల్లివిరియాలని కోరుకుంటూ తగు జాగ్రత్తలతో కుటుంబ సభ్యులందరు కలిసి దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని లక్ష్మి నర్సింహ రెడ్డి ఆకాంక్షించారు

## సహస్ర లింగాల దేవాలయంలో ఘనంగా పంచామృత అభిషేకం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 19

జగిత్యాల మండలం పొలాస లోని సహస్ర లింగాల దేవాలయంలో ఆదివారం రోజున మాస శివరాత్రి మరియు ధన త్రయోదశి సందర్భంగా పార్వతీ పరమే శ్వరులకు, లక్ష్మీనారాయణ స్వాములకు పంచా మృత అభిషేకం, సహస్ర లింగాలకు రుద్రాక్ష మాలల అలం కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ నలమాస గంగాధర్, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




## క్రాకర్స్ షాప్ లను పరిశీలించిన ఇన్స్ పెక్టర్ రఘుబాబు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 19 ....క్రాకర్స్ విక్రయదారులకు నిబంధనలు తప్పకుండా పాటించాలని లాలాగూడా పోలీస్ ఇన్స్ పెక్టర్ రఘుబాబు సూచించారు. ఆదివారం లాలాపేట్ ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టపాసుల షాపులను సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ సూచించిన బహిరంగ ప్రాంతాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన టపాసులనే విక్రయించాలని చెప్పారు. టపాసులు విక్రయాలు చేసేవారు మంటలు ఆర్పే పరికరాలు, డ్రమ్ములతో నీళ్లు, ఇసుక ఉంచుకోవాలని పేర్కొన్నారు. నాణ్య మైన విద్యుత్తు తీగలు వినియోగించాలని, తాత్కాలిక దుకా ణాలు రేకులతో నిర్మించుకోవాలని పేర్కొన్నారు.

# వైన్ షాపులు 4-9 వరకే, సిట్టింగ్ పర్మిషన్, బెల్ట్ షాపులు రద్దు

### రవ్వ సంతోష్ చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 19

మద్యం మార్పు మునుగోడు నుండే మొదలవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవ్వ సంతోష్ అన్నారు.మునుగోడు నియోజకవర్గంలో పెరుగుతున్న మద్యం బానిసత్వాన్ని అరికట్టేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కఠినమైన,సామాజిక హితమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని రాష్ట్రమంతా స్వాగతించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు.నియోజకవర్గంలో యువత భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే ఈ చారిత్రక మార్పుకు శ్రీకారం చుట్టినట్లు రవ్వ సంతోష్ తెలిపారు.ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయలను ఆయన వివరించారు,వైన్ షాపులను ఇకపై సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే నడపాలి.వైన్ షాపులకు అనుబంధంగా ఉండే పర్మిట్ రూములు సిట్టింగ్స్ పూర్తిగా రద్దు చేయాలని.బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయకూడదు,వాటిని పూర్తిగా నిర్మూలించాలి.వైన్ షాపులు ఊరి మధ్యలో కాకుండా,ఊరుకి బయట మాత్రమే ఏర్పాటు చేయాలన్న ఈ నిర్ణయం వెనుక ఉన్న సామాజిక ఉద్దేశం బయటి వ్యక్తులకు అర్థం కాదని,టెండర్లలో స్థానిక కేడర్ ప్రజలు మాత్రమే పాల్గొనాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కుటుంబ సౌఖ్యం,మహిళల విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయాలు తీసుకున్నామని,ఇది కేవలం ఒక ఆదేశం కాదు, ఇది ఒక ఉద్యమం అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రకటించి నట్లు రవ్వ సంతోష్ తెలిపారు. అలాగే కోయలగూడెం గ్రామం మధ్యలో ఉన్న వైన్స్ వల్ల మహిళలకు ఇబ్బందిగా ఉందని అలాగే వైన్స్ కొద్ది దూరంలో హైస్కూల్ ఉందని చదువు కునే పిల్లలకు కూడా ఇబ్బంది కలుగుతుంది అని అట్టి వైన్స్ ను ఊరు బయటకు పంపేలా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోయిలగూడెం గ్రామ ప్రజల తరఫున ఈ పత్రిక ముకంగా తెలియ జేస్తున్నాము..



## త్రయోదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 19

ఆదివారం భానువాసరే ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం త్రయోదశి పర్వదినం సందర్భంగా జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సూర్య భగవానుని కి ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహిచడం జరిగినది.. ఆనంతరం దేవాలయములో అఖండ నవ జ్యోతి కార్తిక దీపారాధన ప్రారభించడం జరిగినది. శనివారం నుండి మొదలు కొని తేదీ:18.11.2025 ధన్వంతరి జయంతి వరకు నెల రోజులు దీపం వెలుగుతు ఉంటుంది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, భారతాల రాజసాగర్, గీత, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి, స్వాతి, పెద్ది శ్రీనివాస్, ఎలి మెల్లి సత్యనారాయణ, రాజేష్, సత్యనారయణ, హరిత, రాజేందర్, ప్రవీణ్, వనజ, ప్రవీణ్ అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## సిజెఐ గవాయ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను...

### యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 19 భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయ మూర్తి సిజెఐ గవాయ్ పై దాడికి నిరసనగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం కొరకు వరంగల్ నగరం లో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం కు చౌటుప్పల్ మండలం ఎమ్మార్పీఎస్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో తరలి వెళ్లడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ, మున్సిపల్ అధ్యక్షుడు ఎర్ర శంకర్ మాదిగ, చీమకాండ్ల శ్రీనివాస్ మాదిగ, ప్రభాకర్ మాదిగ, బోయ నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# 5 మ్యాచ్‌ల్లో 4 సెంచరీలు.. కట్‌చేస్తే.. జట్టులోకి డేంజరస్ ప్లేయర్..!

భారత్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ జట్టు నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో మార్నస్ లాబుస్చాగ్నేను ఎంపిక చేశారు. భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు సిద్ధం కావడానికి టీమిండియా మైదానంలో అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఇంతలో ఆతిథ్య జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. ఐదు మ్యాచ్‌లలో నాలుగు సెంచరీలు చేసిన బ్యాట్స్‌మన్ అతని స్థానంలోకి వచ్చాడు. ఈ ఆటగాడు ప్రస్తుతం సగటున 100 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. దీంతో ఊహించని విధంగా లాభం పొందాడు. జట్టులో చోటు దక్కించుకున్న మార్నస్ లాబుస్చాగ్నే..భారత్‌తో వన్డే సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ జట్టు నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో వెటరన్ బ్యాట్స్ మన్ మార్నస్ లాబుస్చాగ్నే వచ్చాడు. గత వారం వెస్ట్రన్ ఆస్ట్రేలియా తొలి షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ సందర్భంగా గ్రీన్ స్వల్ప గాయానికి గురయ్యాడు.క్రికెట్ ఆస్ట్రేలియా (%జూ%) గ్రీన్ గాయాన్ని ధృవీకరించింది. ముందు జాగ్రత్త చర్యగా ఆటగాడిని జట్టు నుంచి తొలగించామని, అక్టోబర్ 28న దక్షిణ ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే తదుపరి షీల్డ్ మ్యాచ్‌కు సకాలంలో తిరిగి వస్తాడని భావిస్తున్నారు. లాబుస్చాగ్నే పునరాగమనం ఆస్ట్రేలియా బ్యాటింగ్‌ను మరింత బలోపేతం చేసింది. అతను ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.మార్నస్ లాబుషాగ్నే అద్భుతమైన ఫామ్‌లో..కామెరాన్ గ్రీన్ తొలగింపు తర్వాత, మార్నస్ లాబుస్చాగ్నే వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ తర్వాత ఈ కుడిచేతి వాటం బౌలర్ అడిలైడ్ నుంచి విమానంలో వెళ్లి మొదటి వన్డేకు ముందు పెర్త్‌లో జట్టులో చేరతాడు. లాబుస్చాగ్నేకి ఈ పునరాగమనం సరైన సమయంలో వచ్చింది. 30 ఏళ్ల ఈ వ్యక్తి తన చివరి 12 ఇన్నింగ్స్‌లలో కేవలం 241 పరుగులు మాత్రమే చేసి పేలవమైన పరుగుల తర్వాత ఈ సంవత్సరం ప్రారంభంలో జట్టు నుంచి తొలగించబడ్డాడు. కానీ, అతని ఇటీవలి దేశీయ ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.వన్డే కప్‌లో క్వీన్స్‌ల్యాండ్ తరపున ఆడుతున్న లాబుస్చాగ్నే మూడు ఇన్నింగ్స్‌లలో 79 సగటుతో 237 పరుగులు చేశాడు. వాటిలో రెండు సెంచరీలు ఉన్నాయి. ఆ తర్వాత అతను షెఫీల్డ్ షీల్డ్‌లో రెండుసార్లు బ్యాటింగ్ చేసి 160, 159 పరుగులు చేశాడు. మాజీ ఆటగాడిని ప్రశంసించిన లాబుస్చాగ్నే..మార్నస్ లాబుస్చాగ్నే దేశీయ క్రికెట్‌లోకి తిరిగి రావడం అతన్ని యాషెస్ పునరాగమనం అంచున ఉంచింది. అతని పునరాగమనం వెనుక ఉన్న శక్తి మరెవరో కాదు. మాజీ భారత ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్. ఆస్ట్రేలియన్ స్టార్ షెఫీల్డ్ షీల్డ్‌లో సౌత్ ఆస్ట్రేలియాపై 197 బంతుల్లో 159 పరుగులు చేశాడు. ఇది ఐదు మ్యాచ్‌లలో అతని నాల్గవ సెంచరీ. టెస్ట్ క్రికెట్‌లో రెండేళ్ల కష్టతరమైన అనుభవం తర్వాత, అతను నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. 44.25 స్లో స్ట్రైక్ రేట్‌తో స్కోర్ చేశాడు. యాషెస్ ముందు లాబుస్చాగ్నే ఇప్పుడు ఉత్సాహంగా, నమ్మకంగా కనిపిస్తున్నాడు. నివేదికల ప్రకారం, లాబుస్చాగ్ సెహ్వాగ్ బ్యాటింగ్ శైలిని అతను తిరిగి ఫామ్‌లోకి రావడానికి ప్రేరణగా పేర్కొన్నాడు. సెహ్వాగ్ విధానం బంతిని నిర్భయంగా ఆడటం అని అతను చెప్పాడు. ఇది నాకు ఒక ముఖ్యమైన అంశం. నా టెక్నిక్ గురించి నేను చాలా స్పష్టంగా, నమ్మకంగా ఉండాలని కోరుకుంటున్నాను. బంతిని చూడటం, దానిని కొట్టడం, నా ఆటను విశ్వసించడం గురించి మాత్రమే ఆలోచిస్తాను అని అతను తెలిపాడు. ఇంకా, లాబుస్చాగ్నే ఆఫ్-స్టంప్ వెలుపల తన బలహీనతను మెరుగుపరచు కోవడానికి కూడా పనిచేశాడు. ఇటీవలి సంవత్సరాలలో బౌలర్లు ఈ బలహీనతను ఉపయోగించుకున్నారని ఒప్పుకు న్నాడు. కానీ, అతను ఇప్పుడు ఈ బలహీనతను అధిగ మించాడు. 5 మ్యాచ్‌ల్లో 4 సెంచరీలు.. కట్‌చేస్తే.. జట్టులోకి డేంజరస్ ప్లేయర్..!


భారత్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ జట్టు నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో మార్నస్ లాబుస్చాగ్నేను ఎంపిక చేశారు.భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు సిద్ధం కావడానికి టీమిండియా మైదానంలో అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఇంతలో ఆతిథ్య జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. ఐదు మ్యాచ్‌లలో నాలుగు సెంచరీలు చేసిన బ్యాట్స్‌మన్ అతని స్థానంలోకి వచ్చాడు. ఈ ఆటగాడు ప్రస్తుతం సగటున 100 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. దీంతో ఊహించని విధంగా లాభం పొందాడు. జట్టులో చోటు దక్కించుకున్న మార్నస్ లాబుస్చాగ్నే..భారత్‌తో వన్డే సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ జట్టు నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో వెటరన్ బ్యాట్స్ మన్ మార్నస్ లాబుస్చాగ్నే వచ్చాడు. గత వారం వెస్ట్రన్ ఆస్ట్రేలియా తొలి షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ సందర్భంగా గ్రీన్ స్వల్ప గాయానికి గురయ్యాడు.క్రికెట్ ఆస్ట్రేలియా (%జూ%) గ్రీన్ గాయాన్ని ధృవీకరించింది. ముందు జాగ్రత్త చర్యగా ఆటగాడిని జట్టు నుంచి తొలగించామని, అక్టోబర్ 28న దక్షిణ ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే తదుపరి షీల్డ్ మ్యాచ్‌కు సకాలంలో తిరిగి వస్తాడని భావిస్తున్నారు. లాబుస్చాగ్నే పునరాగమనం ఆస్ట్రేలియా బ్యాటింగ్‌ను మరింత బలోపేతం




చేసింది. అతను ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.కామెరాన్ గ్రీన్ తొలగింపు తర్వాత, మార్నస్ లాబుస్చాగ్నే వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ తర్వాత ఈ కుడిచేతి వాటం బౌలర్ అడిలైడ్ నుంచి విమానంలో వెళ్లి మొదటి వన్డేకు ముందు పెర్త్‌లో జట్టులో చేరతాడు. లాబుస్చాగ్నేకి ఈ పునరాగమనం సరైన సమయంలో వచ్చింది. 30 ఏళ్ల ఈ వ్యక్తి తన చివరి 12 ఇన్నింగ్స్‌లలో కేవలం 241 పరుగులు మాత్రమే చేసి పేలవమైన పరుగుల తర్వాత ఈ సంవత్సరం ప్రారంభంలో జట్టు నుంచి తొలగించబడ్డాడు. కానీ, అతని ఇటీవలి దేశీయ ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.వన్డే కప్‌లో క్వీన్స్‌ల్యాండ్ తరపున ఆడుతున్న లాబుస్చాగ్నే మూడు ఇన్నింగ్స్‌లలో 79 సగటుతో 237 పరుగులు చేశాడు. వాటిలో రెండు సెంచరీలు ఉన్నాయి. ఆ తర్వాత అతను షెఫీల్డ్ షీల్డ్‌లో రెండుసార్లు బ్యాటింగ్ చేసి 160, 159 పరుగులు చేశాడు.మాజీ ఆటగాడిని ప్రశంసించిన లాబుస్చాగ్నే..మార్నస్ లాబుస్చాగ్నే దేశీయ క్రికెట్‌లోకి తిరిగి రావడం అతన్ని యాషెస్ పునరాగమనం అంచున ఉంచింది. అతని పునరాగమనం వెనుక ఉన్న శక్తి మరెవరో కాదు. మాజీ భారత ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్. ఆస్ట్రేలియన్ స్టార్ షెఫీల్డ్ షీల్డ్‌లో సౌత్ ఆస్ట్రేలియాపై 197 బంతుల్లో 159 పరుగులు చేశాడు. ఇది ఐదు మ్యాచ్‌లలో అతని నాల్గవ సెంచరీ. టెస్ట్ క్రికెట్‌లో రెండేళ్ల కష్టతరమైన అనుభవం తర్వాత, అతను నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. 44.25 స్లో స్ట్రైక్ రేట్‌తో స్కోర్ చేశాడు. యాషెస్ ముందు లాబుస్చాగ్నే ఇప్పుడు ఉత్సాహంగా, నమ్మకంగా కనిపిస్తు న్నాడు. నివేదికల ప్రకారం, లాబుస్చాగ్ సెహ్వాగ్ బ్యాటింగ్ శైలిని అతను తిరిగి ఫామ్‌లోకి రావడానికి ప్రేరణగా పేర్కొన్నాడు. సెహ్వాగ్ విధానం బంతిని నిర్భయంగా ఆడటం అని అతను చెప్పాడు. ఇది నాకు ఒక ముఖ్యమైన అంశం. నా టెక్నిక్ గురించి నేను చాలా స్పష్టంగా, నమ్మకంగా ఉండాలని కోరుకుంటున్నాను. బంతిని చూడటం, దానిని కొట్టడం, నా ఆటను విశ్వసించడం గురించి మాత్రమే ఆలోచిస్తాను అని అతను తెలిపాడు.

# తొక్కిసలాట తర్వాత కర్ణాటక కేబినెట్ కీలక నిర్ణయం.. రూ.2350 కోట్లతో ఇంటర్నేషనల్ స్టేడియం

బెంగుళూరు సమీపంలోని ఆనేకల్ తాలూకాలో భారీ స్టేడియం నిర్మించనున్నారు. సుమారు రూ.2,350 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా సముదాయాన్ని నిర్మించడానికి కర్ణాటక మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. ఈ వివరాలను కేబినెట్ మీటింగ్ తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్.కె. పాటిల్ వెల్లడించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాట సంఘటన తరువాత, బెంగళూరులోని ఎం.చిన్నస్వామి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సామర్థ్యం, భద్రతపై తీవ్ర అనుమానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య నేతృత్వంలో గురువారం (అక్టోబర్ 16) జరిగిన కర్ణాటక మంత్రివర్గం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. బెంగళూరు నగరంలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా సముదాయం నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.బెంగుళూరు జిల్లాలోని ఆనేకల్ తాలూకాలో ఈ భారీ ప్రాజెక్టును నిర్మించనున్నారు. సుమారు రూ.2,350 కోట్ల



## ఓటీటీలోకి విజయ్ ఆంటోని

# ‘భద్రకాళి’.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

నటుడు విజయ్ ఆంటోని ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం భద్రకాళి. ఈ సినిమాకు అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా.. విజయ్ ఆంటోని నిర్మించారు. గత నెల 19న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అయితే థియేటర్‌లో నిరాశ పరిచిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ నెల 24 నుంచి తెలుగుతో పాటు తమిళంలో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, కిరణ్, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర తదితరులు కీలక పాత్రల్లో నటించగా.. విజయ్ ఆంటోని కార్పోరేషన్, రామాంజనేయులు జవ్వాజీ ప్రొడక్షన్స్, స్రవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌లపై విజయ్ ఆంటోని నిర్మించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఖమ్మం జిల్లాలో అనాథగా పెరిగిన కిట్టూ (విజయ్ ఆంటోని) తెలుగు రాజకీయాల్లో పైరవీలు, లాబీయింగ్ చేస్తూ భారీగా డబ్బు సంపాదిస్తుంటాడు. తన అసాధారణ ప్రతిభతో అసాధ్యమైన పనులను సైతం సులభంగా పూర్తిచేసి కోట్లు కూడబెడుతుంటాడు. అయితే కిట్టూ ఎదుగుదలను చూసిన రాజకీయ వ్యూహకర్త, పారిశ్రామికవేత్త అయిన అభ్యంకర శంకర్ (సునీల్ కృపాలనీ) అతడిపై 100కు పైగా కేసులు పెట్టి అక్రమంగా సంపాదించిన రూ. 6,236 కోట్లను సీజ్ చేసి అతన్ని జైలులో వేస్తాడు. అయితే అసలు కిట్టూ ఎవరు? అతని గతం ఏంటి? పైరవీకారుడిగా ఎందుకు మారాడు? అభ్యంకర్‌తో అతనికి ఉన్న పగ ప్రతీకారాలు ఏమిటి? లక్షల కోట్లు సంపాదించిన డబ్బును కిట్టూ ఏం చేశాడు? అభ్యంకర్ కలలను ఎలా కూల్చాడు అనే ప్రశ్నలకు సమాధానమే ఈ భద్రకాళి సినిమా.

# నాగార్జున, ఐశ్వర్య బాటలోనే హృతిక్

**ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన హీరో హృతిక్ రోషన్**

**తన పేరు, ఫొటో, వాయిస్ వాడకంపై తీవ్ర అభ్యంతరం**

**అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపణ**



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తన వ్యక్తిగత హక్కుల పరిరక్షణ కోసం న్యాయపోరాటానికి దిగారు. తన పేరు, గొంతు, ఫొటోలను కొందరు వ్యక్తులు, సంస్థలు అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపిస్తూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన ప్రమేయం లేకుండా జరుగుతున్న ఈ తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టనుంది. తన ఇమేజ్‌ను దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హృతిక్ విజ్ఞప్తి చేశారు. తనకు తెలిసిన, తెలియని పలువురి పేర్లను కూడా ఈ పిటిషన్‌లో చేర్చినట్లు సమాచారం. సెలబ్రిటీలు తమ ఇమేజ్‌ను, వ్యక్తిగత హక్కులను కాపాడుకోవడం కోసం కోర్టులను ఆశ్రయించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో టాలీవుడ్ సీనియర్ నటుడు అక్కినేని నాగార్జునతో పాటు, బాలీవుడ్ ప్రముఖులు ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్ కూడా ఇదే విధంగా పిటిషన్లు దాఖలు చేశారు. తమ పేరు, ఫొటోలు, వాయిస్‌ను అనధికారికంగా వాడకుండా వారు కోర్టు నుంచి ఉత్తర్వులు పొందారు. అదేవిధంగా, తన గొంతును ఏఐ టెక్నాలజీతో అనుకరిస్తున్నారని ప్రముఖ గాయకుడు కుమార్ సాను, తన హక్కులకు భంగం కలుగుతోందని నటుడు సునీల్ శెట్టి కూడా వేర్వేరుగా న్యాయస్థానాలను ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇప్పుడు హృతిక్ రోషన్ కూడా వీరి బాటలోనే నడవడంతో సెలబ్రిటీల వ్యక్తిగత హక్కుల అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.


# మేనల్లుడు సాయి దుర్గా తేజ్ బర్త్‌డే.. మామ పవన్ కల్యాణ్ స్పెషల్ విషెస్



టాలీవుడ్ యువ కథానాయకుడు, మెగా మేనల్లుడు సాయి దుర్గా తేజ్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’లో ఓ అభినందన సందేశాన్ని పోస్ట్ చేశారు. మేనల్లుడిపై ప్రశంసలు కురిపిస్తూ, ఆయన వ్యక్తిత్వాన్ని, పని పట్ల అంకితభావాన్ని కొనియాడారు. “యువ కథానాయకుడు సాయి దుర్గా తేజ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు” అంటూ పవన్ తన పోస్ట్‌ను ప్రారంభించారు. ‘కష్టే ఫలి’ అనే మాటను సాయి తేజ్ చిత్తశుద్ధితో ఆచరిస్తాడని, చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన మొదటి రోజు నుంచి నేటి వరకు అదే తపనతో పనిచేస్తున్నాడని ప్రశంసించారు. నటుడిగానే కాకుండా సామాజిక స్పృహ కలిగిన బాధ్యతాయుతమైన పౌరుడిగా తేజ్‌ను ఆయన అభినందించారు. వర్తమాన అంశాలపై స్పందిస్తూ రహదారి భద్రత, సోషల్ మీడియాలో నెలకొన్న ప్రతికూల ధోరణులపై సాయి తేజ్ ప్రజలను చైతన్యపరచడం అభినందనీయమని పవన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కథానాయకుడిగా మరిన్ని గొప్ప విజయాలు అందుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తన సందేశాన్ని ముగించారు. పవన్ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# అమెజాన్ ప్రైమ్ లో కన్నడ క్రైమ్ థ్రిల్లర్!



కన్నడలో విజయ్ రాఘవేంద్రకి మంది క్రేజ్ ఉంది. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన కథలను .. పాత్రలను ఎంచుకుంటూ ఆయన వెళుతున్నాడు. మాస్ ఆడియన్స్ నుంచి ఆయనకి మరిన్ని మంచి మార్కులు తెచ్చిపెట్టే సినిమా ఒకటి రీసెంటుగా థియేటర్లకు వచ్చింది. ఆ సినిమా పేరే ‘రిప్పన్ స్వామి’. రూరల్ క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా, ఆగస్టు 29వ తేదీన థియేటర్లకు వచ్చింది. అలాంటి ఈ సినిమా ఈ నెల 11వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. అశ్విని చంద్రశేఖర్ – యమున శ్రీనిధి .. ప్రకాశ్ తుమినాడ్ .. ముఖ్యమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి, కిశోర్ దర్శకత్వం వహించాడు. పంచానన బ్యానర్ పై నిర్మింతమైన ఈ సినిమాకి సామ్యూల్ సంగీతాన్ని సమకూర్చాడు. యాక్షన్ పరంగా విజయ్ రాఘవేంద్రకి మారిన్ని మార్కులను తెచ్చిపెట్టిన సినిమా ఇది. మల్నాడ్ ప్రాంతంలో ఒక భయానకమైన వాతావరణం నెలకొని ఉంటుంది. అందుకు కారణం రిప్పన్ స్వామి చనిపోవడం. అతనే షూట్ చేసుకున్నట్టుగా చేతిలో గన్. ఆ దృశ్యాన్ని ఎవరూ నమ్మలేకపోతుంటారు. అందుకు కారణం... రిప్పన్ స్వామి అంటే, కండబలం .. గుండెబలం కలిగినవాడిగా అక్కడ పేరు ఉండటమే. ఆయనంటే అక్కడ అందరికీ హడల్. చివరికీ పోలీసులు సైతం భయపడతారు. అలాంటి ఆయన ఎందుకు చనిపోయాడు? ఎలా చనిపోయాడు? అనేదే కథ. ప్రస్తుతం ఈ సినిమా కన్నడలో మాత్రమే అందుబాటులో ఉంది.

# చిరంజీవి సినిమాలో బంపర్ ఆఫర్

‘వాల్తేరు వీరయ్య’ వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కలయికలో రాబోతున్న కొత్త సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ చిత్రాన్ని నవంబర్ 5వ తేదీన పూజ కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి. పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో చిరంజీవి సరసన నటించే హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ మాళవిక మోహనన్ ను ఎంపిక చేశారని సమాచారం. ఇప్పటికే ప్రభాస్ సరసన నటిస్తున్న మాళవిక, గతంలో ‘తంగలాన్’లో విక్రమ్, మలయాళంలో మోహన్‌లాల్ వంటి సీనియర్ స్టార్లతో కలిసి పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు మెగాస్టార్‌తో జతకట్టే అవకాశం దక్కించుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుండగా, ‘మిరాయ్’ చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. చిరంజీవి పుట్టినరోజున అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చిరంజీవి వరుస సినిమాలతో ఫుల్ జోష్ మీదున్నారు. ఇప్పటికే యంగ్ డైరెక్టర్ వసిష్ఠతో ‘విశ్వంభర’ చిత్రాన్ని పూర్తి చేయగా, మరోవైపు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో చేస్తున్న సినిమా చివరి దశ చిత్రీకరణలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తికాకముందే బాబీతో మరో సినిమాను మొదలుపెడుతుండటం ఆయన స్పీడ్‌కు అద్దం పడుతో ంది.